ప్రజాశక్తి

బుధవారం 3 జనవరి 2024 | 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

సమ్మె విచ్ఛిన్నయత్నం



సమ్మె శిబిరంలో కార్మికులను దిగ్బంధించిన పోలీసులు

- నరసరావుపేటలో పోటీ కార్మికులను రంగంలోకి దించిన ఎమ్మెల్యే
- కార్మికులు, నాయకులపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం, అనుచరుల దాడి
- తీవ్రంగా ప్రతిఘటించిన కార్మికులు
- పోలీసుల రక్షణ వలయంలో చెత్త తరలింపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు సమ్మెను కొనసాగిస్తుండగా దాన్ని విచ్ఛిన్నం చేసేందుకు యత్నాలు సాగుతున్నాయి. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో గత నెల 31న పోటీ కార్మికుల రంగంలోకి దించిన మున్సిపల్ అధికారులు కార్మికులు నిరసన వ్యక్తం చేయడంతో నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. పోటీ కార్మికులతో పని చేయించబోయేది లేదని హామీ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ప్రోత్బలంతో మళ్లీ పోటీ కార్మికులను రంగంలోకి దించారు. పనులను సమ్మెలో ఉన్న మున్సిపల్ కార్మికులు అడ్డుకునేందుకు ప్రయత్నం చేయగా వారితోపాటు కార్మిక నాయకులపై ఎమ్మెల్యే అనుచరులు దాడికి పాల్పడ్డారు. అయితే కార్మికులను పోలీసులు లాక్కెళ్లి సమ్మె శిబిరానికి తీసుకెళ్లారు. మరోవైపు ఎమ్మెల్యే ఃశ్రీనివాసరెడ్డి ట్రాక్టర్లో దగ్గరుండి చెత్త వేస్తుండగా పోలీసుల నుండి తప్పించుకుని వెళ్లిన కొందరు కార్మికులు ట్రాక్టర్లను, చెత్తను మళ్ళీ రోడ్డుపై పడేయడంతో ఎమ్మెల్యే అనుచరులకు కార్మికులకు మధ్య ఘర్షణ వాతావరణ పరిస్థితి నెలకొంది. శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి కార్మికుల తరపున ఎమ్మెల్యేతో మాట్లాడే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే ఆగ్రహంతో ఊగిపోయారు. సిపిఐ, సిపిఎం కార్మిక సంఘాల నాయకులు టిడిపికి అమ్ముడుపోయారని ఆరోపించారు. యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు సిలార్ మసూద్‌పై ఎమ్మెల్యే అనుచరులు దాడికి పాల్పడగా కార్మికులు అడ్డుకున్నారు. సమ్మె చేస్తున్న కార్మికులు కార్మిక సంఘాల నాయకులు, మునిసిపల్ కార్మికులు సమ్మె శిబిరంలో నుంచి బయటకు వచ్చి నడిరోడ్డు పైన బైఠాయించారు. చెత్తను డంపు చేసేందుకు బయటకు తీసుకు వస్తున్న వాహనాలకు అడ్డంగా రోడ్డుపైనే పడుకొని నిరసన తెలిపారు. కార్మికుల చుట్టూ పోలీసులు వలయంగా నిలబడి అడ్డుకోవడంతో పోటీ కార్మికులను పనులను ఎమ్మెల్యే చేయించారు.

మరోవైపు యూనియన్ జిల్లా కార్యదర్శి సాల్మన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించడంతో విడుదల కోసం కార్మికులు పోలీస్ స్టేషన్ వద్ద ధర్నాకు దిగారు. దీంతో ఆయన్ను విడుదల చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ కార్మికులను రెచ్చగొట్టే విధంగా పోటీ కార్మికులను రంగంలోకి తెచ్చి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి సమస్యను మరింత జఠిలం చేశారన్నారు. సమ్మెకు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు సంఘీభావం తెలిపారు. మున్సిపల్ కార్మికుల పట్ల ఎమ్మెల్యే తీరును ఖండించారు.

ప్రజాశక్తి-గుంటూరు

ముఖ్యమంత్రి హామీల అమలు కోసం మున్సిపల్ ▶ 2లో

కమ్యూనిస్టులను కొనేవారింకా పుట్టలేదు

ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి క్షమాపణలు చెప్పాలి : సిపిఎం, సిపిఐ 3 లో



నరసరావుపేట శిబిరంలో పశువుకు వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీలు

నేడు కలెక్టరేట్ వద్ద బైటాయింపు

22వ రోజుకు అంగన్వాడీల సమ్మె - గేదెలకు వినతిపత్రాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా, గుంటూరు

తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారం 22వ రోజుకు చేరింది. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట ధర్నా చౌక్ వద్ద సమ్మె శిబిరం వద్ద అంగన్వాడీలు ఆవుకు వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. సమ్మెకు సంఘీభావం తెలిపిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ బుధవారం నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీలు ఒంటరిగా భావించవద్దని, ప్రజా సంఘాలు, ప్రజలు అండగా ఉంటారని చెప్పారు. జిల్లా కలెక్టర్ దగ్గర నుండి ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు అంగన్వాడిలను భయపెట్టాలని చూస్తున్నారని, అయినా సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. గతంలో గుర్రాలతో తొక్కించినా బెదరని అంగన్వాడీలు ఇప్పుడు బయపడతారా? అని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, ఇదే క్రమంలో మద్దతు తెలుపుతున్న రాజకీయ పార్టీలకు కూడా అంగన్వాడీ సమస్యల పరిష్కారం పట్ల సరైన నిర్ణయాన్ని బహిర్గతం చేయాలని కోరారు. సమ్మెకు కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.రామారావు, డిసిసి జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకం సంఘీభావం తెలిపారు.

అంగన్‌వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా నేడు కలెక్టరేట్ ఎదుట బైటాయింపు కార్యక్రమం జరుగుతుందని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గుంటూరు జిల్లా కార్యదర్శి దీప్తి మనోజ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అంగన్‌వాడీ ఆయాలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ కలెక్టరేట్ ఎదుట బైటాయించి నిరసన తెలపాలన్నారు. మంగళవారం 22వ రోజు సమ్మెలో భాగంగా గుంటూరు ▶ 2లో

పొన్నూరుపై ప్రతిష్టంభన

- ఇన్‌ఛార్జుల ప్రకటనపై వైసిపి ఆచితూచి అడుగు
- గుంటూరు తూర్పునకు నూరిఫాతిమా ఖరారు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రానున్న ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియపై వైసిపి అధిష్టానం ఆచితూచి అడుగులేస్తోంది. గత నెల 2వ వారంలో ఉమ్మడి జిల్లాలో ఏకంగా 8 మంది ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలకు జంబ్లింగ్ పద్ధతిలో మార్పులు చేశారు. దాదాపు 20 రోజుల తరువాత రెండో విడత జాబితాలను ప్రకటించారు. భారీగా మార్పులు ఉంటాయని రాజకీయ వర్గాలు ఊహించినా తాజాగా జాబితాలో గుంటూరు తూర్పు నుంచి ఎమ్మెల్యే ముస్తాఫా కూతురు నూరిఫాతిమాను ఖరారు చేశారు. ఇంకా పొన్నూరు, తెనాలి పెండింగ్‌లో ఉంచారు. తెనాలిలో ▶ 2లో



నూరి ఫాతిమాకు శుభాకాంక్షలు చెబుతున్న వైసిపి కార్పొరేటర్

సమ్మె విరమించకుంటే శాఖాపరమైన చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు : అంగన్‌వాడీలు సమ్మె విరమించి, ఈనెల 5వ తేదీలోగా విధుల్లోకి రావాలని, లేనిఎడల శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమ్మె నోటీసుపై ప్రభుత్వం సంఘంతో పలుసార్లు చర్చించి, ముఖ్యమైన కోర్కెలకు ప్రాథమికంగా ఆమోదం తెలిపిందన్నారు. మిగిలిన కోరికలను పరిష్కరించుటకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. సమ్మె వల్ల బాలింతలు, గర్భిణులు, పసిపిల్లలు పౌష్టికాహారం అందక ఇబ్బందులు పడుతున్నారని సమ్మె విరమించాలని కోరారు. లేని ఎడల చర్యలుంటాయని పేర్కొన్నారు.

చలో కలెక్టరేట్‌కు అనుమతి లేదు

అంగన్వాడీ కార్యకర్తలు బుధవారం తలపెట్టిన కలెక్టర్ ఆఫీసు ముట్టడి కార్యక్రమానికి అనుమతుల్లేవని ఎస్‌పి ఆరిఫ్ హఫీజ్ తెలిపారు. గుంటూరులో ఇప్పటికే సెక్షన్ 30 అమలులో ఉందని, ఎవరైనా పోలీస్ వారి ఆదేశాలను ధిక్కరించి పాల్గొంటే చట్టపరమైన చర్యలు తీసుకంటామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని

ఆరోగ్య సురక్ష రెండో విడత ప్రారంభం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి, అచ్చంపేట

ప్రజలకు నిరంతరం మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. ఆరోగ్య సురక్ష రెండో దశ వైద్య శిబిరాన్ని గుంటూరు రూరల్ మండలంలోని చినపలకలూరులో మంగళవారం ప్రారంభించిన మంత్రి మాటాకలడేతై రాష్ట్ర వ్యాప్తంగా 13,818 వైద్య శిబిరాలను నిర్వహించబోతున్నామని, గ్రామాల్లో ప్రతి మంగళవారం, శుక్రవారం వారానికి రెండేసి చొప్పున వైద్య శిబిరాలు జరుగుతాయని చెప్పారు. పట్టణాల వారీగా కూడా ప్రతి వారానికి రెండేసి సచివాలయాల పరిధిలో వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా అందుతున్న చికిత్సల సంఖ్యను 3,257కు పెంచామని, ఖర్చు మొత్తాన్ని రూ.25 లోలకు పెంచి కొత్త కార్డులను కూడా ఇంటింటికీ తిరిగి ఇస్తున్నామని చెప్పారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓ బాలజీ మాట్లాడుతూ వైఎస్సార్ కంటి వెలుగు అవ్వాతాతా కార్యక్రమంలో వైద్యచికిత్సలు ▶ 2లో

నమ్మకద్రోహి ఆర్కే మాటలకు మోసపోకండి

వైసిపి నేత శ్యామ్ బాబు విమర్శ

ప్రజాశక్తి-మంగళగిరి



ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి నమ్మకద్రోహి అని, ఆయన మోస పూరిత మాటలకు ప్రజలు మోస పోవద్దని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పచ్చల శ్యాంబాబు అన్నారు. ఈ మేరకు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంటే ఆయనకు చులకన భావమన్నారు. ఇక్కడ గతంలో ఇక్కడ ఎమ్మెల్యేలుగా ఎన్నికైన డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరావు, నిమ్మగడ్డ రామ్మోహన్‌రావు, గోలి వీరాంజనేయులు, మురుగుడు హనుమంతరావు, కాండ్రు కమల హయాంలో నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, అందులో ఆర్‌కె ఒక భాగమేగాని ప్రత్యేకంగా చేసిందేమీ లేదని విమర్శించారు. ఆ అభివృద్ధి కూడా స్థానిక సంస్థల ద్వారా జరిగిందేనన్నారు. స్థానిక సంస్థలకు, మున్సిపాల్టీకు ఎన్నికలు లేకుండా చేశారన్నారు. నిమ్మగడ్డ రామ్మోహన్‌రావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలిప్పించారని, డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరావు హయాంలో కృష్ణా జలాలను తెచ్చారని, ఆర్కే హయాంలో ఉన్న ఇళ్లను తొలగించారేగాని ఒక్క పట్టా ఇచ్చింది లేదని విమర్శించారు. ఫ్యాక్షన్ రాజకీయాలను తెచ్చారని, టిడిపి నాయకులు తాడిపోయిన ఉమా యాదవ్ హత్యకు ఎమ్మెల్యే ఆర్కే కారణమని, ఆనాటి ఫోన్ కాల్ రికార్డులను పరిశీలిస్తే ఇది బయటపడుతుందని ఆరోపించారు. వైసిపి నాయకులు కాంట్రాక్టు వర్కులు చేయించినా బిల్లులు రాకుండా అడ్డుకున్నారని, గత ఎన్నికలప్పుడు నవులూరులో ఓట్లను రూ.2 కోట్లకు కొనాలని చెప్పారని చెప్పారు. పదవి కోసం వైసిపిని మూడు ముక్కలాట చేసి వాడుకున్నారని విమర్శించారు.



పేదలకు సంపూర్ణ ఆరోగ్యం 'సురక్ష' లక్ష్యం

ప్రజాశక్తి- మేడికొండూరు

మండలంలోని డోకిపర్రులో మంగళవారం గుంటూరు జిల్లాలో ప్రథమంగా జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం ప్రారంభించారు. ఏడుగురికి పరీక్షలు చేయగా వారికి స్పెషలిస్ట్ డాక్టర్లు గుంటూరు హాస్పిటల్స్ కి రిఫర్ చేశారు. జెడ్పిటిసి కందుల సిద్దయ్య ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం స్పెషలాఫీసర్ వీరా చారి, తహశీల్దార్ శ్రీనివాసశర్మ మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ సామ్రాజ్యం, పంచాయతి కార్యదర్శి బి.రమేష్, మేడికొండూరు సొసైటీ చైర్మన్ జయరావు పాల్గొన్నారు.

నేటి నుంచి రెండో విడత 'ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-తెనాలి

ప్రభుత్వం తలపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత బుధవారం నుంచి ప్రారంభంకానుందని కమిషనర్ ఎం.జస్వంతరావు మంగళవారం తెలిపారు. సాలిపేట అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో 3న చినరావూరు-2 సచివాలయం, 4న సుల్తానాబాద్ యుహెచ్‌సి పరిధిలో రత్నశ్రీ పబ్లిక్ స్కూల్‌లో, 10న గంగానమ్మపేట యుహెచ్‌సి పరిధిలో ఎన్ఎస్ఎం హైస్కూల్, 11న నందులపేట లక్ష్మినగర్ కాలని ఎంపిపిస్కూల్, 17న చినరావూరు-1 సచివాలయం, 18న మారీసుపేట ఎన్సీఆర్ఎం హైస్కూల్, 24న ఐతానగర్ ఎన్ఎస్ఎస్ఎం హైస్కూల్, 25న నందులపేట ఎంపిపి స్కూల్, 31న పినపాడు సెయింట్‌పాల్స్ స్కూల్ సమీపంలో హెల్త్ క్యాంపులు జరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి బుధ, గురువారాల్లో నిర్వహించే ఆరోగ్య శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

రేపటి నుంచి పొన్నూరు లో గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష -2 వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కమ్యూనిస్టులను కొనేవారింకా పుట్టలేదు

ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి క్షమాపణలు చెప్పాలి : సిపిఎం, సిపిఐ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పారిశుధ్య కార్మికుల సమస్యలు గురించి పట్టించుకోని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి... కార్మిక కర్షక పీడిత వర్గాల ప్రజల కోసం పాటు పడుతున్న సిపిఎం, సిపిఐ నేతలపై అవాకులు పేలడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మంగళవారం ఓ ప్రకటనలో విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలో ఎండగడుతూ ప్రజలను పోరాటాలకు సంసిద్ధులను చేస్తున్న నేపథ్యంలో ఓర్వలేని ప్రజా ప్రతినిధులు కమ్యూనిస్టులపై విమర్శలు చేయడం తగదని, కమ్యూనిస్టుల త్యాగాలను, పోరాటాలను ప్రజా ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న ప్రతి ఒక్కరు తెలుసుకొని మసులు కోవాలని హితవుపలికారు. కమ్యూనిస్టులను కొనేవారు ఇంతవరకు పుట్టలేదని, అమ్ముడు పోయే కమ్యూనిస్టులు లేరని పేర్కొన్నారు. కమ్యూనిస్టులపై అవాకులు పేలిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో కార్మికుల సమ్మె శిబిరాలకు వచ్చి సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అప్పుడు ఎవరి దగ్గర డబ్బులు తీసుకొని వచ్చి కార్మికుల పక్షాన నిలిచారో? సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో ఇతర కార్మికులూ బుధవారం నుండి సమ్మెలో ఉంటారని రాంబాబు ప్రకటించారు.

పొన్నూరుపై ప్రతిష్టంభన

(మొదటి పేజీ తరువాయి)

అన్నాబత్తుని శివకుమార్‌ను కొనసాగించనున్నారని తెలిసింది. పొన్నూరుపై ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఎమ్మెల్యే కిలారి రోశయ్యను మారుస్తున్నట్టు ఇప్పటికే అధిష్టానం స్పష్టత ఇచ్చింది. వంగవీటి మోహన్ రంగా కుమార్తె పేరును పొన్నూరుకు పరిశీలిస్తున్నట్టు తెలిసింది. వంగవీటి రాధా వైసిపిలోకి చేరితే ఆయన సోదరికి పొన్నూరు టిక్కెట్ ఇవ్వాలని యోచిస్తున్నట్టు తెలిసింది.

పల్నాడు జిల్లాలో చిలకలూరిపేట తప్ప మిగతా ఆరు నియోజకవర్గాలకు సిట్టింగ్ ఎమ్మెల్యేలను కొనసాగిస్తారా? మార్పులు చేస్తారా అనే అంశంపై తర్జన భర్జనలు జరుగుతున్నాయి. పల్నాడు జిల్లాలో పెదకూరపాడు, సత్తెనపల్లి, గురజాల, మాచర్ల, నరసరావుపేట, వినుకొండ ఎమ్మెల్యేలలో ఇరువురికి మార్పు లేదా మొండి చేయి చూపడం ఖాయంగా చెబుతున్నారు. నర్సరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి స్థానచలనం ఉండవచ్చునని తెలిసింది. మంత్రి అంబటి రాంబాబును తొలుత మరో స్థానానికి మార్చాలని ఆలోచించినా తాజాగా ఆయన్ను అక్కడే కొనసాగించనున్నట్టు తెలిసింది. పల్నాడు జిల్లాలో ఒక బిసికి అవకాశం కల్పించడానికి గురజాల, నరసరావుపేట ఎమ్మెల్యేలలో స్థాన చలనం ఉంటుందనే ప్రచారం ఉంది.

గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరి పేరును పల్నాడు జిల్లాలో ఒక స్థానం కేటాయించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి నర్సరావుపేటకు రావాలని ప్రయత్నిస్తున్నారు. నర్సరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి వ్యతిరేకంగా కొంత మంది నాయకులు ఇప్పటికే అసమ్మతి ఊపందుకుంది.

ఈ నేపథ్యంలో ఇద్దరికి మార్పు తప్పదంటున్నారు. గుంటూరు లోక్‌సభ పరిధిలో తెనాలి తప్ప ఆరుగురు ఎమ్మెల్యేలను మార్చేస్తున్నారు. పార్టీలో కొత్త వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇప్పటికే పత్తిపాడు, గుంటూరు పశ్చిమ, తాడికొండ, మంగళగిరికి అభ్యర్థులను ప్రకటించారు. గురజాల నుంచి బిసికి అవకాశం ఇవ్వాలని యోచిస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తానే పోటీ చేస్తానని ప్రకటించారు. నర్సరావుపేట, గురజాల సిట్టింగ్ ఎమ్మెల్యేలు తామే మళ్లీ తమ స్థానాల్లో పోటీ చేస్తామని ప్రకటించినా ఆచరణలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి.





సమ్మె విచ్ఛిన్నయత్నం

(మొదటి పేజీ తరువాయి)

కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 8వ రోజుకు చేరింది. మంగళవారం గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట జిఎంసి కార్మికులు సమ్మె శిబిరంలో పాల్గొని నిరసన తెలిపారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీల అమలలో ప్రభుత్వం నాలుగున్నరేళ్లుగా తాత్సారం చేసిందన్నారు. కోవిడ్ సమయంలో ముందుభాగాన నిలిచి పనిచేసిన కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనాలు కూడా ఇవ్వకపోవటం దారుణమన్నారు. ప్రధాన సమస్యలైన సమాన పనికి సమాన వేతనం, క్రమబద్ధీకరణ అంశాలపై ప్రభుత్వం నుండి సానుకూలత లేనందున సమ్మె కొనసాగుతుందని నాయకులు తెలిపారు. సమ్మె శిబిరంలో ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఇంజినీరింగ్ విభాగం కన్వీనర్ పి.శ్రీనివాసరావు, నాయకులు పూర్ణచంద్రరావు, కాటంరాజు, ప్రసాద్, జి.శ్రీనివాసరావు, ప్రభుదాసు, మరియదాసు, ఎస్.శ్రీనివాసరావు, శారదమ్మ, పోలేశ్వరమ్మ, శివమ్మ పాల్గొన్నారు.



నేడు కలెక్టరేట్ వద్ద బైటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరానికి యూనియన్ నగర కార్యదర్శి టి.రాధ అధ్యక్షత వహించారు. ఎఐసిసి సెక్రెటరీ గారా ఉషానాయుడు, ఎఐసిసి జనరల్ సెక్రెటరీ జగన్మోహన్‌రెడ్డి సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, దేశ వ్యాప్తంగా గ్రాట్యుటీ అమలుకు జరిగేలా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. దీప్తి మనోజ మాట్లాడుతూ సమ్మెను విచ్చిన్నం చేయటానికి ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు అంగన్‌వాడీలు ఐక్యంగా నిలిచి ఆ ప్రయత్నాలను తిప్పికొట్టారని, లబ్ధిదారులు సైతం తమకు అండగా నిలిచారన్నారు. ప్రభుత్వం ఎంత బెదిరిస్తే అంతగా ఉద్యమం ఉధృతం అవుతుందన్నారు. ప్రధాన సమస్యలైన వేతనాల పెంపు, గ్రాట్యుటీపై సానుకూల నిర్ణయం తీసుకునే వరకూ సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు చిన్న వెంకాయమ్మ, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ ప్రసంగించారు.



నియామక పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే

వార్డు వాలంటీర్లకు నియామక పత్రాలు

ప్రజాశక్తి-తెనాలి

వాలంటీర్లు ప్రజలకు ప్రభుత్వానికి వారధి లాంటివారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. పట్టణంలో కాళీ ఏర్పడిన వార్డు వాలంటీర్ల పోస్టులకు ఎంపిక ప్రక్రియ పూర్తి కావడంతో, మంగళవారం వారికి నియామక ఉత్తర్వులు అందించే కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు తమ పరిధిలోని కుటుంబాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన వారిని గుర్తించి వారు లబ్ధి పొందేందుకు తగిన సహకారం అందించాలని కోరారు. వాలంటీర్ల సేవలను చైర్పర్సన్ తాడి బోయిన రాధిక, కమిషనర్ ఎం జస్వంతరావు ప్రశంసించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అత్తోట నాగవేణి, పట్టణ కన్వీనర్ ఎం.శేషాచలం పాల్గొన్నారు.



20 వేల పుస్తకాల విరాళం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి బయో మెడికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఆసుపత్రికి రూ. 20 వేల పుస్తకాలను సూప రింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ కు అందచేశారు. పుస్తకాలు కార్యాలయానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని సూపరింటెండెంట్ తెలిపారు. సివిల్ సర్జన్ ఆర్ఎంఒ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూప రింటెండెంట్ ఆశా సజని, అడ్మిజిస్టరేటర్ ప్రవీణ్ కుమార్, బయో మెడికల్ ఇంజనీర్లు కె చంద్ర శేఖర్, కె నందిని, జి సునీత, శ్రీకాంత్, ఫైరెక్స్ ప్రతినిధులు సాయి చైతన్య పాల్గొన్నారు.



పల్నాడు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీలు

ఆరోగ్య సురక్ష రెండో విడత ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

చేయించుకున్న వారికి కంటి అద్దాలను అందిస్తామన్నారు. పలువురికి కళ్లజోళ్లపంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, డీఎంఈ నర్సింహం, డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ శ్రావణ్‌బాబు, ఆర్డీవో శ్రీకర్, జెడ్పీటీసీ టి.సుబ్బారావు, ఎంపీపీ ఐ.పద్మావతి, సర్పంచి ఎదురుపాక వెంకట్, ఎంపిడిఒ ఆదినారాయణ, తహశీల్దారు సాంబశివరావు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పల్నాడు జిల్లా అచ్చంపేట మండలంలోని చిగురుపాడులో కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో 495 వైయస్సార్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ఆరు నెలల్లో క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య సేవలు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. చిగురుపాడు ఎంపిపి పాఠశాలలోని విద్యార్థినులకు 'బంగారు తల్లి' కార్డులను అందించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో తాజాగా ఒక కరోనా కేసు కూడా నమోదు కాలేదని చెప్పారు. ముందస్తుగా ప్రభుత్వ వైద్యశాలలో ప్రత్యేక బెడ్లు ఏర్పాటు చేశామని, కరోనా కిట్లు అందుబాటులో ఉంచామని చెప్పారు. ఇదిలా ఉండగా తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్‌కు అంగన్వాడీలు వినతిపత్రం ఇచ్చారు.

విద్యుత్ తీగలు తగిలి గడ్డి ట్రాక్టర్ దగ్ధం

ప్రజాశక్తి-పెదకాకాని రూరల్

మండల పరిధిలోని అనమర్లపూడి ప్రధాన రహదారి వెంట వేలాడుతున్న విద్యుత్ తీగలు పశువులు మేత లోడుతో వస్తున్న ట్రాక్టర్ కు తగలడంతో దగ్ధమైంది. వేలాడు తున్న విద్యుత్ తీగల విషయమై విద్యుత్ శాఖాధికారులకు ఎన్నిసార్లు చెప్పినా స్పందిం చలేదనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD
O.S.No. 1030 of 2021

Between:
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer, ...Plaintiff
AND
Sri.V.Phani Vishnu Anand

To,
Sri.V.Phani Vishnu Anand, S/o. Lakshmi Varaprasad, Aged about 42 years, Occ:Business, R/o Plot No.6, Veluvoluvari Veedhi, Behind VSR College, Tenali, A.P-522201.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum Rs. 1,74,524-44ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 12-01-2024.

In case of your failure to attend before the Court on 12-01-2024 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)

T. BHAGYA RAJU
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village,
HYDERABAD-50.

IA నోటీసు
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA No :192/2023
in
OS No :32/2023

Between:-
గుత్తా శ్రీనివాసరావు ....పిటీషనరు
మరియు
గుత్తా వేణు వగైరాలు .... రెస్పాండెంట్లు
To
R6) ది బ్రాంచి మేనేజర్, మోతిలాల్ ఓశ్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ D.No :6-15,57, ఫస్ట్ ఫ్లోర్ 15/3 అరండల్ పేట, గుంటూరు.

పై నంబరు గల పిటీషను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది. 10-01-2024 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినిది. లేనియెడల మీ పరోక్షమునందు పిటీషను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేదీ: 10-01-2024

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీ రమణి
న్యాయవాదులు, పర్చూరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.104/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.SK.ADAM SHAFI AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.2 MR.SHAIK MASTHAN VALI, S/O.SK.KHASIM, R/O. D.NO.1-33B, MERIKAPUDI (P), PHIRANGIPURAM (M), GUNTUR DIST.
OPPONENT NO.4:
MR.KUMBHA KOTESWARA RAO, S/O. K.VENKATESWARLU, W/AS. HELPER, O/O.STATION MANAGER/O/S.C.RLY, NARASARAOPET. R/O.D.NO.11-294, TELECOM NAGAR, 4TH LANE, NARAGALU, GUNTUR.

Please take notice that the above dispute is filed against Opponent Nos.2 and 4 of you and 3 others for recovery of Rs.1,00,069/- (Rupees ONE LAKH SIXTY NINE ONLY) and the same is posted to 20-01-2024 for the appearance of you i.e., Opponent Nos.2 and 4 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o. District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.100/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.SK.ABDUL AZEEZ AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.2 Mr.Bariga Naresh, S/o. B. Anjaneyulu, Police Constable (A.R), R/o. D.No.12-15-5/97, Bapanaiah Nagar, Prakash Nagar, Narasaraopet (P & M), Palnadu Dist.

Please take notice that the above dispute is filed against Opponent No.2 of you and 3 others for recovery of Rs.3,17,300/- (Rupees THREE LAKHS SEVENTEEN THOUSAND THREE HUNDRED ONLY) and the same is posted to 20-01-2024 for the appearance of you i.e., Opponent No.2 before the Deputy Registrar of Chits, Narasarao pet, O/o.District Registrar, Narasarao pet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.99/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.SK.ABDUL AZEEZ AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.2 Mr.Bariga Naresh, S/o. B. Anjaneyulu, Police Constable (A.R), R/o. D.No.12-15-5/97, Bapanaiah Nagar, Prakash Nagar, Narasaraopet (P & M), Palnadu Dist.

Please take notice that the above dispute is filed against Opponent No.2 of you and 4 others for recovery of Rs.4,33,835/- (Rupees FOUR LAKHS THIRTY THREE THOUSAND EIGHT HUNDRED AND THIRTY FIVE ONLY) and the same is posted to 20-01-2024 for the appearance of you i.e., Opponent No.2 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o. District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపై అట్రాసిటీ కేసు

ప్రజాశక్తి-నకరికల్లు: దళిత యువకులను కులం పేరుతో తిట్టి అక్రమంగా వారిపై దాడి దాడి చేసినందుకు గాను కుంకులగుంటకు చెందిన తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు పోలీ సులు మంగళవారం తెలిపారు. ఎస్సై బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం కుంకులగుంట గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణ సందర్భంగా అచ్చంపేట మండలం ఓర్వకల్లు కి చెందిన నవీన్ డీజే వాహనం పెట్టారు. కార్యక్రమం అనంతరం వాహనం చెడిపోవడంతో అక్కడే బస చేయాలని నవీన్ తో పాటు వచ్చిన యువకులు నిర్ణయించుకున్నారు. దళిత యువకుడు జాషువా బహిర్భూమికి వెళ్తుండగా అయ్యప్ప స్వామి గుడి దగ్గర ఉన్న బాజీ చౌదరి, 'ఏ ఊరు? మీది ఏ కులం?' అని అడిగి,కులం పేరుతో దూషిస్తూ దాడి చేసి ఫోన్ పగలగొట్టినట్లు బాధితులు తెలిపారు. జనసేన నాయకులు కార్యక్రమానికి తన ఆహ్వానించకపోవడంపై దళిత వర్గాల యువకులపై దాడి చేశాడని దళిత సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. కోట దాని ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.23/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MRS.B.BHARGAVI AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO:2. MR.BAVISETTI CHANDRASEKHARA RAO, S/O.B.NARASIMHA SWAMY, R/O.FLAT NO.401, D.NO.62, BHARATH BHAVAN, 6/4, BHARATHPET, AMARAVATHI ROAD, GUNTUR.
OPPONENT NO:6. MR.PAALAPARTHY SRINIVASA RAO, S/O.P.BHUSHAIAH, W/AS.JUNIOR ASST., O/O.EE/O/TOWN-II,APSPDCL, VIDYUTH BHAVAN, PONNUR ROAD, GUNTUR.

Please take notice that the above dispute is filed against Opponent Nos.2 and 6 of you and 4 others for recovery of Rs.10,72,706/- (Rupees TEN LAKHS SEVENTY TWO THOUSAND SEVEN HUNDRED AND SIX ONLY) and the same is posted to 20-01-2024 for the appearance of you i.e., Opponent Nos.2 and 6 before the Deputy Registrar of Chits, Narasarao pet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

ప్రజాశక్తి-ఈపూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జనవరి 2 నుండి 31 వ తేదీ వరకు పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయ నున్నట్లు పశుసంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్ ఎం.శ్రీనివాసమూర్తి తెలిపారు. మండ లంలోని ఆయా గ్రామాల్లో వైద్య సిబ్బంది ఐదు బృందాలుగా ఏర్పడి పశువులకు టీకాలు వేస్తు న్నారన్నారు. పశుపోషకులు తమ పశువులకు టీకాలు వేయించాలని సూచించారు.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
ఐ. ఎ. నెం. 293/22 ఐ.పి. నెం. 47/2022

బిట్వీన్ :
వల్లభనేని వీరాంజనేయులు .... పిటీషనర్
అండ్
పిట్టల దుర్గారావు అండ్ అనదర్ ..... రెస్పాండెంట్స్

పై నెంబరు ఐ.ఎ. నెం. 293/22, ఐ.పి. నెం. 47/2022 అను పిటీషన్‌లో 1వ రెస్పాండెంటు మీరు పిట్టల దుర్గారావు తండ్రి సుబ్బారావు, డోర్ నెం. 4-38, నాదెండ్ల గ్రామం, మండలం, పల్నాడుజిల్లా.

మీకు కోర్టు ద్వారా నోటీసులు మరియు పోస్టు ద్వారా నోటీసులు పంపిననూ మీరు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టువారి ఆదేశాల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా మీ నోటీసు నిమిత్తం ది.12-01-2024 వాయిదా వేసినారు. సదరు వాయిదా తేదీన ఉదయం 10-30 గ.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల అభ్యంతరములు తెలియపరచుకోగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 12-01-2024

ఇట్లు
గాలి జయప్రకాష్,
అడ్వకేట్, నరసరావుపేట,
పల్నాడుజిల్లా.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
ఐ.పి. నెం. 47/2022

బిట్వీన్ :
వల్లభనేని వీరాంజనేయులు .... పిటీషనర్
అండ్
పిట్టల దుర్గారావు అండ్ అనదర్ ..... రెస్పాండెంట్స్

పై నెంబరు ఐ.పి. నెం. 47/2022 అను పిటీషన్‌లో 1వ రెస్పాండెంటు మీరు పిట్టల దుర్గారావు తండ్రి సుబ్బారావు, డోర్ నెం. 4-38, నాదెండ్ల గ్రామం, మండలం, పల్నాడుజిల్లా.

మీకు కోర్టు ద్వారా నోటీసులు మరియు పోస్టు ద్వారా నోటీసులు పంపిననూ మీరు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టువారి ఆదేశాల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా మీ నోటీసు నిమిత్తం ది.12-01-2024 వాయిదా వేసినారు. సదరు వాయిదా తేదీన ఉదయం 10-30 గ.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల అభ్యంతరములు తెలియపరచుకోగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 12-01-2024

ఇట్లు
గాలి జయప్రకాష్,
అడ్వకేట్, నరసరావుపేట,
పల్నాడుజిల్లా.

NARASARAROPET MUNICIPALITY, NARASARAOPET
'e' – Procurement – Tender Notice

Tender Notice No.627/2023/E1, Dt.02-01-2024

1	Total No of Works	**31 No's. of works** Nit.No.18A/2023-24 – (9th call) 72A/2021-22, 73A/2021-22, 78A/2021-22, 79A/2021-22, 83A/2021-22, 84A/2021-22, 87A/2021-22, 91A/2021-22, 92A/2021-22, 107A/2021-22 – (8th Call) and 76A/2021-22, 105A/2021-22 – (7th call), 32A/2023-24, 36A/2023-24 – (6th call), 37A/2023-24 to 39A/2023-24, 41A/2023-24 42A/2023-24- (5th call) 43A/2023-24 and 45A/2023-24 - (4th call) 50A/2023-24, 52A/2023-24 (3rd call) 53A/2023-24 to 58A/2023-24 (2nd call) 46A/2021-22 (3rd call),	**5 No's. of works** 59A/2023-24 to 63A/2023-24 – 1st Call.
2	Total Estimate Value of Works	**Rs.2,21,03,000/-**	**Rs.60,86,000/-**
3	Bid document download starting date.	03-01-2024 11:00 AM	03-01-2024 11:00 AM
4	Bid document download end date.	10-01-2024 04:00 PM	17-01-2024 04:00 PM
5	Last Date & Time for receipt of Bids.	10-01-2024 05:00 PM	17-01-2024 05:00 PM
6	(Nit.No.72A/2021-22, 73A/2021-22, 76A/2021-22, 78A/2021-22, 79A/2021-22, 83A/2021-22, 84A/2021-22, 87A/2021-22, 91A/2021-22, 92A/2021-22, 105A/2021-22 and 107A/2021-22 (15th Finance Commission Grant– 2021-22), 18A/2023-24, 36A/2023-24, 37A/2023-24 to 39A/2023-24 and 41A/2023-24, 45A/2023-24, 46A/2021-22 and 50A/2023-24, 52A/2023-24 - (Municipal General Funds), 32A/2023-24 and 53A/2023-24 to 56A/2023-24 – (GGMP-2022-23 – GVWV & VSWS Funds) 42A/2023-24 – (APHCL Grant/Municipal General Funds), 43A/2023-24 – (MPLADS – 2022-23), 57A/2023-24, 58A/2023-24 and 60A/2023-24 to 63A/2023-24 (Municipal General Funds) 59A/2023-24 - (DMFT Grant)		

Note: Any addendum/corrigendum/bid clarifications/time extension shall be issued on the website only. No separate press notification shall be issued. Further details can be seen @ e-Procurement market place at www.tender.apeprocurement.gov.in

Sd/- Commissioner, NARASARAOPET MUNICIPALITY, NARASARAOPET.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.46/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.B.SRINIVASA RAO AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.1 Mr. Bonam Srinivasa Rao, S/o. B.Venkataramaiah, W/as. Accounts and Sales Manager, M/s.Sri Lakshmi Prasanna Stores, Kondamodu Post, Piduguralla Mandal,Palnadu Dist. R/o. D.No.17-217, Chirala Road, Patimeeda, Chilakaluripet Post & Mandal, Palnadu Dist..
OPPONENT NO.3 Mr.Megavathu Hanumanthu Naik, S/o. M. Buddya Naik, W/as. Driver, Staff No.729337, O/o. D.M., A.P.S.R.T.C.Depot, Chilakaluripet Post and Manadal, Palnadu Dist. R/o. D.No.2-820, Sugali Colony, Chilakaluripet Post and Mandal, Palnadu Dist.

Please take notice that the above dispute is filed against Opponent Nos.1 and 3 of you and 2 others for recovery of Rs.39,964/- (Rupees THIRTY NINE THOUSAND NINE HUNDRED AND SIXTY FOUR ONLY) and the same is posted to 20-01-2024 for the appearance of you i.e., Opponent Nos.1 and 3 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.47/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.B.CHITTI BABU AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.2 Mr.Kurapati Vara Prasad, S/o. K.Emmaniel, W/As. Typist, O/o. Joint Director S.W., Collectorate Office, Guntur. R/o. D.No.4-16-19, 3rd Lane, BharathPet, Guntur.
OPPONENT NO.3 Mr.Javvaji Sambasiva rao, S/o. J.Lakshminarayana, Occ: Prop: M/s. Sambasiva Cable Network, D.No.76-34, Sangadigunta, Guntur. R/o. Flat No.FF-2, D.No.20-1-16, Sai Maruthi Appartments, Nukavari Street, Guntur.

Please take notice that the above dispute is filed against Opponent Nos.2 and 3 of you and 4 others for recovery of Rs.1,68,647/- (Rupees ONE LAKH SIXTY EIGHT THOUSAND SIX HUNDRED AND FORTY SEVEN ONLY) and the same is posted to 20-01-2024 for the appearance of you i.e., Opponent Nos.2 and 3 before the Deputy Registrar of Chits, Narasarao pet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

జగన్ మాట తప్పినా.. అంగన్వాడీలు మడమ తిప్పరు

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని చేపట్టిన దీక్షలు మంగళవారం వారం నాటికి 22వ రోజుకు చేరాయి. 22వ నెంబర్ ఆకారంలో నిల్చుని కోలాటం వేసి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. దీక్షా శిబిరాన్ని సిఐటియు మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి, సిపిఎం ల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పదేపదే చెప్పే 'మాట తప్పం, మడం తిప్పం' అనే మాటలనే అంగన్వాడీ మహిళలు కూడా ఆదర్శంగా తీసుకుని తమ డిమాండ్లు ప్రభుత్వం ఆమోదించే వరకు మాట తప్పడం, మడం తిప్పరని అన్నారు. అనంతరం మహేష్ మాట్లాడారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ప్రాజెక్టు అధ్యక్ష , కార్యదర్శులు జి.సుజాత , యం అహల్య , ధనలక్ష్మి, దుర్గాభవాని,అంజలి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



సత్తెనపల్లిలో కోలాటం ఆడుతున్న అంగన్వాడీలు



పిడుగురాళ్లలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి కు వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీలు

కోట నాయక్, టి ప్రతాపరెడ్డి, సెక్టర్ లీడర్స్,హెల్పర్స్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

దున్నపోతులాంటి వైఖరి కలిగిన వైసిపి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలంటూ అంగన్వాడీలు మంగళ వారం దున్నపోతుకు వినతి పత్రం అందజేశారు. నిరసన తెలిపారు. అంగన్వాడీలు ప్రత్యేకించి డిమాండ్ చేయడం లేదని ఎన్నికలకు ముందు జగన్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని అంగన్వాడీలు కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. హనుమంత్ రెడ్డి, నాసర్ బి, ఏటీసీ నాయకులు ఎ.మారుతి వరప్రసాద్ పాల్గొన్నారు.



వినుకొండలో దున్నపోతుకు వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి-అమరావతి

సమ్మె శిబిరంలో కోలాటాలతో, కబడ్డీ ఆటతోచ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఐదో తేదీ లోపు విధులకు హాజరు కాకపోతే తగిన చర్యలు తీసుకుంటావని బెదిరింపులకు పాల్పడటం ప్రజాస్వామ్యంలో సిగ్గుచేటని ప్రభుత్వాన్ని విమర్శించారు. సమ్మెలో సిఐటియు నాయకులు బి సూరిబాబు పాల్గొన్నారు.



అమరావతిలో..

ప్రజాశక్తి- మాచర్ల

సోదమ్మకు ఆంగన్‌వాడీలు తమ సమస్యలను వివరించారు. దీనిపై సోదమ్మ మాట్లాడుతూ సిఐటియుని వదలకుండా ఆందోళన చేయండి, మీ సమస్యలను సిఎం పరిష్కరిస్తాడని చెప్పింది. సిఎం నేరుగా చర్చలు జరపాలని శిబిరంలో ఆంగన్‌వాడీలు నినదించారు. అనంతరం దున్నపోతు బొమ్మకు వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఉషారాణి, ఇం దిర, కె.పద్మావతి, కోటేశ్వరి, సుందర లీల, శారద, దుర్గ శివలక్ష్మి, రుక్మిణి, జయలక్ష్మి, శివపార్వతి, లీలావతి, వెంకటరమణ, సైదమ్మ, చిలకమ్మ, మల్లేశ్వరి, జనసేన నాయకులు టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అంగన్వాడి సమస్యల పరిష్కరించాలని కోరుతూ సమ్మె శిబిరం కొనసాగింది.ఆర్ అండ్ బి బంగ్లా వద్దకు ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వచ్చిన సందర్భంగా అంగన్వాడీలు తమ సమస్యల తో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు. తమ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రికి పంపాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి డిమాండ్ల పరి ష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు అంగన్వాడీలు డి శాంత మణి సుజాత,కవిత బుజ్జి, విజయరాణి, శివకుమారి, సఖియా, జయశ్రీ, విజయరాణి శివరంజని, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.



మాచర్ల శిబిరంలో సోది చెప్పించుకుంటూ అంగన్వాడీల వినూత్న నిరసన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానికంగా గ్రంథాలయం వద్ద అంగన్వాడీల చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరం వద్ద సిఐటియు మండల కన్వీనర్ పేరుబోయి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇప్పటికైనా తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బుధవారం కలెక్టర్ ఆఫీసు ముట్టడి కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మదర్ తెరిసా విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం మానవహారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎ.పద్మ అధ్యక్షత వహించారు. శారద, ఎం విల్సన్, ఎస్ బాబు, బి తమ సమస్యలు ఎప్పుడు పరిష్కారం అవుతాయంటూ అంగన్‌వాడీలు సోదమ్మతో ఆరా తీస్తు వినూత్న కార్యక్రమం ద్వారా నిరసన తెలిపారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో సోదమ్మతో ఆరా తీసే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆసక్తికరమైన చర్చ జరిగింది. జగన ¯మోహన్‌రెడ్డి సిఎం ఆవుతాడని తానే చెప్పినట్లు తెలిపారు. అందుకే మీరు కూడ ఓట్లు వేసి గెలిపించారని సోదమ్మ తెలిపింది. తమకు కనీస వేతనాలు పెంచటం లేదని, పనిభారం పెరిగిందని



చిలకలూరిపేటలో..

ప్రజాశక్తి-ఈపూరు

గత 22 రోజులుగా సమ్మె చేపట్టిన అంగన్వాడి కార్యకర్తలు, సహాయకుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘం నాయకులు కోరారు. మండల కేంద్రమైన ఈపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మెకు మంగళవారం ఎస్టియు ఉపాధ్యాయులు సంఘీభావం తెలిపి వారికి రెండువేల అందజేశారు.



ఈపూర్‌లో సమ్మెకు సంఘీభావంగా ఎస్‌టియు ఉపాధ్యాయులు

కమ్మేసిన పొగమంచు

ప్రజాశక్తి-చిలకలూరిపేట



పొగ మంచు, చలి గాలులు పట్టణ ప్రజలను వణికిస్తోంది. దాదాపు పదిహేను రోజులుగా పట్టణంలో ఇదే పరిస్థితి నెల కొంది. ఉదయం 9.30 గంటల వరకూ పొగ మంచు, సాయం త్రం 5 గంటల నుంచి చలి గాలులు వీస్తున్నాయి. మంగళవారం నాడు చలి, పొగ మంచు ప్రభావం తీవ్రంగా ఉండటంతో పట్టణ ప్రజలు, వాహన దారులు ఇబ్బంది పడిపోయారు. పొగ మంచు కారణంగా కొన్ని వాహనాలు రోడ్ల పక్కనే ఆపివేయగా, వాహనాలకు అదనంగా ఏర్పాటు చేసుకుని ఉన్న మరికొన్ని లైట్లను వేసుకుని ప్రయాణం చేస్తున్నారు. పల్లెల నుంచి పట్టణానికి అవసరాల నిమిత్తం వచ్చే కూలీలు, ఉద్యోగులు ప్రజలు ఇబ్బంది పడు తున్నారు. వాహనచోదకులు పలు జాగ్రత్తలు పాటించి వాహ నాలు నడపాలని రవాణా శాఖాధికారులు సూచిస్తు న్నారు. చలిగాలుల బారిన పడకుండా పిల్లలకు తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని ఈ సందర్భగా ప్రముఖ పిల్లల డాక్టర్ కొల్లా అమర్ చెప్పారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తగు జాగ్ర త్తలు పాటించాలన్నారు. ఎక్కువగా వేడినీరు తీసు కోవాలని, మంకీ క్యాప్‌లు, చలి కోట్లు ధరించాలని సూచించారు. అవసరమైతే తప్ప మంచులో బయటకు రావద్దని అన్నారు.



5న మహాధర్నాను జయప్రదం చేయండి.

పల్నాడు వీఆర్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్

ప్రజాశక్తి-బెల్లంకొండ

ఈ నెల 5 వ తేదీన మంగళగిరి సీసీఎల్‌ఏ కార్యాలయం వద్ద గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యల పరిష్కారం కోసం జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా వీఆర్‌ఏల సంఘం అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ కోరారు. మంగళవారం బెల్లంకొండ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీఆర్‌ఏల దీర్ఘకాలికంగా ఉన్న పలు సమస్యల పరిష్కారం కోసం ఈ మహాధర్నాను తలపెట్టినట్లు చెప్పారు. ఇచ్చిన హామీని పరిష్కరిస్తామని చెప్పిన జగన్ అధికారంలోకి రాగానే మరిచిపోయారని విమర్శించారు. అనంతరం బెల్లంకొండ మండలం నూతన కమిటీని ఎన్నుకున్నారు.బెల్లంకొండ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘ అధ్యక్షులుగా సుందర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసా సాహెబ్, కోశాధికారి లక్ష్మీ దుర్గ, మండల జాయింట్ సెక్రెటరీ పొన్నూరు ఆంజనేయులును మండల వీఆర్‌ఏలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన మండలం నూతన కమిటీ నాయకులను తహశీల్దార్‌కి పరిచయం చేశారు. స్థానికంగా ఉన్న సమస్యలను తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సత్తెనపల్లి డివిజన్ అధ్యక్షులు సంజీవరావు, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పుల్లారావు ,బెల్లంకొండ మండల వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

మహిళా కూలీని కాటేసిన కొండచిలువ

ప్రజాశక్తి-ఈపూరు



వరి ఓదెలు తిరగవేస్తుండగా కొండ చిలువ మహిళను కాటేసిన ఘటన మండలం లోని అగ్ని గుండాలలో మంగళ వారం జరిగింది. గ్రామానికి చెందిన చిలకా పావని పొలంలో వరి ఓదెలు తిరగవేస్తుండగా ఓదెల కింది భాగంలో కొండ చిలువ పడుకొని ఉండి ఒక్క సారిగా కాలిపై కాటేసి, దాడి చేసే క్రమంలో పావని కేకలు వేయడంతో అక్కడే ఉన్న రైతులు గమనించి కర్రలతో కొండచిలువను కొట్టి చంపారు. పావనిని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు.


తాడికొండ


కాకుమాను



మేడికొండూరు

దున్నపోతులా ప్రభుత్వం తీరు..

తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారం 22వ రోజుకు చేరింది. అయినా ప్రభుత్వంలో చలనం లేదని, సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం లేదని అంగన్వాడీలు విమర్శించారు. ఈ మేరకు దున్నపోతులు, ఎదులకు వినతి పత్రాలిచ్చి తమ నిరసనలు వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించే వరకూ సమ్మె కొనసాగుతుందని నాయకులు ఉద్ఘాటించారు.


తాడేపల్లి, మంగళగిరి శిబిరాల్లో మాట్లాడుతున్న వి.ఉమామహేశ్వరరావు, ఎం.హరిబాబు



ప్రజాశక్తి-తాడేపల్లి

తాళాలు పగలగొట్టే వారిని దొంగలు అంటారని, అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టించిన ప్రభుత్వాన్ని ఏమంటారో ప్రజలే చెప్పాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలో సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మద్దతుగా మాట్లాడారు. అంగన్వాడీ సెంటర్లను నడపడానికి రూ.5కు వడ్డీలకు తెచ్చి నడుపుతున్న అంగన్‌వాడీల కష్టం ఊరికే పోదని, అందుకే వారి సమ్మెకు జనం మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎంపిలకు జీతాలు పెంచుతున్న ప్రభుత్వం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో అంగన్‌వాడీలకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం దిగి రాకుంటే అంగన్‌వాడీల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. ట్రేడ్ యూనియన్లతో పాటు రాజకీయ పార్టీల నుంచి విశాల మద్దతు పోరాటానికి ఇస్తున్న సంగతిని గుర్తు చేశారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు జె.శివశంకరరావు, డి.వెంకటరెడ్డి, వి.దుర్గారావు, డి.శ్రీనివాస కుమారి, బక్కిరెడ్డి, గోపాల్‌రెడ్డి, దశరథరామిరెడ్డి, అంగన్‌వాడీలు మేరి, అనూష, కోటేశ్వరమ్మ, సుజాత, మరియమ్మ, వైదేహి, మాణిక్యం, లక్ష్మి, శోభారాణి, కృష్ణవేణి, సబిత, కిరణ్మయి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి

స్థానిక అంబేద్కర్ సెంటర్లో సమ్మె శిబిరంలో కాజ గ్రామానికి చెందిన హెల్పర్ కె.సుజ్ఞానమ్మ నిరసించి పడిపోయారు. ఆమెను వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు చేసిన వైద్యులు.. గ్యాస్ సమస్య వల్ల స్ట్రోక్ లాగా వచ్చిందని, ప్రస్తుతానికి ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని చెప్పారు. ఆమెను సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, జెవి రాఘవులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.బాలాజీ తదితరులు పరామర్శించారు. ఇదిలా ఉండగా సమ్మె శిబిరాన్ని కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు సందర్శించి మద్దతుగా మాట్లాడారు. సుప్రీంకోర్టు చెప్పిన విధంగానే కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. రాజకీయ నాయకులు కేసుల విషయంలో కోర్టు ఆదేశాలకు సంబంధించి ప్రభుత్వాలు, నాయకులు చూసే చొరవ కార్మికుల విషయంలో మాత్రం చూపడం లేదని విమర్శించారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. మద్దతు తెలిపిన వారిలో వివిధ సంఘాల నాయకులు ఎం.నాగమల్లేశ్వరరావు, పి.కృష్ణ, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.బాలాజీ ఉండగా శిబిరంలో అంగన్వాడి యూనియన్ నాయకులు హేమలత, రుక్మిణి, వినీల, రుక్మిణి, తిరుపతమ్మ, సుహాసిని, మేరీ రోజమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి తెనాలి రూరల్

స్థానిక వివిఎస్ఆర్ కళాశాల ఎదురుగా నిర్వహిస్తున్న అంగన్వాడీల సమ్మె శిబిరం కొనసాగింది. సమీపంలోని వినాయకుని విగ్రహం చుట్టూ అంగన్వాడీలు ప్రదిక్షణలు చేసి తమ సమస్యలను మొరపెట్టుకున్నారు. సమ్మె శిబిరాన్ని మున్సిపల్ కార్మికులు సందర్శించి సంఘీభావం తెలిపారు. యూనియన్ నాయకులు ఎవిఎన్ కుమారి, కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.బాబుప్రసాద్, షేక్ హుస్సేన్‌వలి, పి.పావని, ఎలిజబెత్, రంగా, పుష్ప, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొల్లిపర

మండల కేంద్రమైన కొల్లిపరలో దున్నపోతుకు అంగన్వాడీలు వినతి పత్రం ఇచ్చారు. సిఐటియు మండల కార్యదర్శి కె.చంద్రశేఖర్, యూనియన్ మండల అధ్యక్షులు నిర్మల, జ్యోతి, వి.ఇమాని, ఆదిలక్ష్మి, సీతమ్మ, సంతోషకుమారి, మధులత, సురేఖ పాల్గొన్నారు. సమ్మె శిబిరాన్ని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కేదార్నాథ్, మండల ప్రధాన కార్యదర్శి కాలేషావలి, నాయకులు మృత్యుంజయరావు, ఎం.చింతయ్య, సత్తార్, రాము, వహాబ్ తదితరులు సందర్శించి మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి - తాడికొండ

నియోజకవర్గ కేంద్రమైన తాడికొం డలో అంగన్వాడీలు దున్నపోతుకు వినతి పత్రం అందజేశారు. రైతు సంఘం నాయ కులు చింతల భాస్కరరావు, జనసేన నాయకులు జి.నరేష్, టిడిపి నాయకులు బి.కోటేశ్వరరావు, జి.హరిబాబు మద్దతు తెలిపారు. అంగన్వాడీలు వెంకటలక్ష్మి, సుబ్బాయమ్మ, ప్రేమ్‌కుమారి, జ్యోతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

సమ్మె శిబిరాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ సందర్శించి మాట్లాడారు.

ప్రజాశక్తి-తుళ్లూరు

స్థానిక బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సమ్మె శిబిరం ముందు అంగన్వాడీలు ఖోఖో ఆడి నిరసన తెలిపారు. సమ్మె విరమించి విధుల్లో చేరకపోతే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని బెదిరింపులకు దిగడం తగదన్నారు. డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు సమ్మె ఆగదన్నారు. యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు స్వర్ణలత, కరిమూన్, అన్నామణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

సమ్మె శిబిరంలో చేతులకు సంకెళ్లతో అంగన్వాడీలు నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు జె.బాలరాజు, జి.శ్రీనివాసరావు, వి.సరస్వతి, అంగన్వాడీలు వెంకటేశ్వరమ్మ, జయ, నాగమణి, సునీత, మీనా కుమారి, సరస్వతి, అంజన, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మేడికొండూరు

ప్రభుత్వం తమ మొర ఆలకిండం లేదని నిరసనగా దున్నపోతుకు అంగన్వాడీలు వినతిపత్రం ఇచ్చారు. సిఐటియు నాయకులు బి.రామకృష్ణ, రమేష్, అంగన్వాడీలు పాల్గొన్నారు.



కొల్లిపర


ఫిరంగిపురం


తెనాలి

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

పెదనందిపాడు, కాకుమాను మండలాల్లో సమ్మె కొనసాగుతోంది. పెదనందిపాడులో దున్నపోతుకు, కాకుమానులో ఎద్దుకు అంగన్వాడీలు వినతి పత్రాలిచ్చారు. వట్టిచెరుకూరు, ఫిరంగిపురంలో దున్నపోతుకు వినతిపత్రం ఇవ్వగా కార్యక్రమంలో నాయకులు ఎ.పద్మ, నవరత్నమణి, ధనలక్ష్మి, అనురాధ, విజయ పాల్గొన్నారు. ప్రత్తిపాడులో సమ్మె కొనసాగింది. నాయకులు నగరాజకుమారి, కుసుమ, సుభాషిణి, కరిమూన్, వనజ పాల్గొన్నారు.


మంగళగిరి


తెనాలి


వట్టిచెరుకూరు


పెదనందిపాడు


తుళ్లూరు



నకిలీ బిల్లులతో ఇసుక తరలింపు

ప్రజాశక్తి-కొల్లిపర

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వాహనాలపై పోలీసులు మంగళవారం దాడులు చేసి 4 లారీలను స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం నుంచి ఇసుక కాంట్రాక్ట్ పొందిన జిసికెసి పేరుతో నకిలీ బిల్లులను సృష్టించి ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించామని సెబ్ సిఐ చలం, కొల్లిపర ఎస్ఐ ఆర్.రవీంద్రారెడ్డి తెలిపారు. దీంతోపాటు బిల్లులేమీ లేకుండా ఇసుకను రవాణా చేస్తున్న వాహనాన్నీ స్వాధీనం చేసుకున్నామన్నారు.


మాట్లాడుతున్న వెంకట్రావు, వెంకటేశ్వరరావు

పేదలకు అన్న పెట్టడమే అన్న క్యాంటీన్ లక్ష్యం

ప్రజాశక్తి-తాడేపల్లి

నిరుపేదలకు పట్టెడన్నం పెట్టడమే అన్న క్యాంటీన్ లక్ష్యమని టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, నాయకులు కేళి వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ కె.నిర్మల చెప్పారు. తాడేపల్లిలో అన్న క్యాంటీన్ ప్రారంభించి 500 రోజులు పూర్తయిన సందర్భంగా మంగళవారం నులకపేట సెంటర్‌లో సభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ సిఎం జగన్ వ్యవస్థలతో పాటు నిర్మాణాలను కూడా కూల్చివేసి అన్న క్యాంటీన్‌లకు తమపార్టీ రంగులు వేసుకున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సాంబశివరావు, ఇట్టా భాస్కర్, ఎ.మురళీ, కుసుమ, బాజీ పాల్గొన్నారు.



తటస్థులను కలిసిన లోకేష్

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలో మంగళవారం సాయంత్రం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తటస్తులను కలిసి వారి మద్దతు కోరారు. బోస్‌బొమ్మ సెంటర్, పద్మశాలీ బజార్, సలాం సెంటర్ తదితర ప్రాంతాల్లో ఆయన ప్రజలను కలిశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ డైరీ, కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - దుగ్గిరాల

యుటిఎఫ్ డైరీ, కేలండర్‌ను మండల శాఖ ఆధ్వర్యంలో ఎంఇఒ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఎంఇఒ-1 కె.శ్రీనివాసరావు, ఎంఇఒ-2 కె.లక్ష్మీనారాయణ ఆవిష్కరించగా నాయకులు గయానుద్దొలా, పి.మారుతి, చలపతిరావు, సతీష్‌బాబు, కరీముల్లా, కె.వెంకట్రావు, సురేష్‌బాబు, సంజీవరావు, హుస్సేన్, ఆర్‌వి ప్రసాద్, అజయ్ కుమార్ పాల్గొన్నారు.





ఉపాధ్యాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎస్ఐ

విద్యార్థులపై ఉపాధ్యాయుని వేధింపులు

పాఠశాల వద్ద తల్లిదండ్రుల ఆందోళన

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పాఠాలు చెప్పాల్సిన ఉపా ధ్యాయుడు తమ పిలలను వేధి స్తున్నాడంటూ విద్యార్థుల తల్లి దండ్రులు పాఠశాల వద్ద ఆందోళన చేసిన ఘటన మండలంలోని పందిటి వారి పాలెంలో మంగళవారం చోటుచేసుకుంది. విద్యార్థుల తల్లి దండ్రులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నంద్యాల ధనుం జయరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘీక శాస్త్రం ఉపా ధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఇ.రమేష్, తమ పిల్లలను అసభ్య పదజాలంతో మాట్లడుతున్నాడని, ఈ విషయమై గతంలో ఎన్నోసార్లు పాఠశాల ప్రధానోపాధ్యాయునికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటకిరమేష్ తీరు మారలేదని అన్నారు. గత నెల 30న పాఠశాలలోని ఓ విద్యార్థితో రమేష్ వ్యవహరించిన తీరుపై ఆ విద్యార్థి తల్లిదండ్రులకు చెప్పాడు. వారంతా పాఠశాల వద్దకు వచ్చి సంబంధిత ఉపాధ్యాయునితో గొడవకు దిగారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరోజున అందు బాటులో లేకపోవడంతో మంగళవారం మాట్లాడదామని పెద్దలు చెప్పడంతో వారు వెనుదిరిగారు. మంగళవారం ప్రధానోాధ్యాయుడు వచ్చిన తరువాత విద్యార్థుల తల్లి దండ్రులు పాఠశాల వద్దకు వచ్చి ఆందోళన చేయడంతో ప్రధానో పాధ్యాయుడు రామకృష్ణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు జరిగిన ఘటనపై విచారణ నిర్వహించారు. విద్యార్థుల తల్లి దండ్రులతో పట్టణ ఎస్సై కోటయ్య, సర్పంచ్ నిమ్మల చంద్రారెడ్డి మాట్లాడారు మరోసారి ఇలాంటి పొంాటు జరగకుండా చూసుకుంటానని ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయులు వారికి హామీ ఇవ్వడంతో తల్లి దండ్రులు ఆందోళన విరమించారు. ఎస్సై కోటయ్య మాట్లాడుతూ ఉపాధ్యయుడు రమేష్ విద్యార్థులను మందలించే క్రమంలో అసభ్యంగా మాట్లాడాని ఈ విషయం గురించి విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించామని తెలిపారు. ఎటువంటి కేసు నమోదు చేయలేదని చెప్పారు.

డిప్యూటీ సిఎం వ్యాఖ్యలు హాస్యాస్పదం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా డిప్యూటీ సిఎం రాజన్న దొర వైసీపీ ప్రభుత్వంలో అంబేద్కర్ రాజ్యాంగ నడుస్తోందని చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉన్నాయని ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీను నాయక్ విమర్శించారు మంగళవారం పట్టణంలోని ఎన్నార్టీ సెంటర్‌లోని సంఘం కా ర్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ గిరిజనులకు ఉన్న నైతిక హక్కులు వైసిపి ప్రభుత్వం కల్పించ టము లో విఫలమైందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో గిరిజనుల కు మూడు లక్షల ఎకరాలు వ్యవసాయ భూమి ఇచ్చామని రాజన్నదొర చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయమై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కొనసాగుతున్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ సేవలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేటలో ప్రత్తిపాటి ఫౌండేష న్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ సేవలు మంగళవారం నాటికి 230 రోజులకు చేరిందని, నిర్విరామంగా కొన సాగిస్తున్నామని నిర్వహుకులు జివ్వాజి బుచ్చిబాబు తెలిపారు. కల్యాణి సెంటర్‌లోని అన్న క్యాం టీన్ ద్వారా 642 మందికి భోజన సదుపాయం కల్పించినట్లు తెలిపారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వడంతో పాటు తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చెందుతుంటే మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన దీక్షలు మంగళవారం నాటికి 8వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా కార్మికులు అర్ధ నగ్న ప్రదర్శనలు చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటి, పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ సహాయ కార్యదర్శి జడ రాజకుమార్, జగన్నాథరావు, మున్సిపల్ జిల్లా సహాయి కార్యదర్శ చంద్రకళ, యూనియన్ నాయకులు పెద వెంకయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మాచర్ల

నిరవధిక సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన రిలేదీక్షల శిబిరాన్ని యూనియన్ నాయకురాలు రమణ ప్రారంభించి మాట్లాడుతూ సమ్మె వలన ప్రజలకు కలిగే అసౌకర్యాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. సిఐటియు నేత బండ్ల మహేష్ శిబిరాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు అనసూయ, బి.చిన్నమ్మాయి, లక్ష్మీదేవి, డి. రమణ, ఇసాకు, ఆంజమ్మ, మల్లమ్మ, సుబ్బారావు, డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలో కార్మికులు సమ్మె కొనసాగించారు. పిడుగురాళ్ల పురవీధుల్లో భిక్షాటన చేస్తూ కార్మికుల నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలు వెంటనే పరిష్కరించని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు పారిశుద్ధ కార్మికులు కె.సీతారామయ్య, కె.కొండలు, అంగి రామారావు, నంద్యాల సురేష్, బత్తుల వెంకటేశ్వర్లు,తమ్మిశెట్టి శ్యాంకోటి, పద్మ వీరమ్మ,సుజాత అనంతలక్ష్మి, జయేంద్ర, వెంకటమ్మ పాల్గొన్నారు.





సత్తెనపల్లిలో మోకాళ్లపై కూర్చుని అర్థ నగ్న ప్రదర్శనలు చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - వినుకొండ

మున్సిపల్ కార్మికులు సమ్మెకు సిద్ధంగా ఉండాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు మారుతి వరప్రసాద్, సిఐటియు జిల్లా అధ్యక్షులు హనుమంత రెడ్డి ఏఐటీయూసీ వినుకొండ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి బూదాల శ్రీనివాసరావులు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో పనిచేసే పారిశుధ్య, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ, పార్క్ వర్కర్స్ డ్రైనేజ్ వర్కర్స్, సూపర్వైజర్స్ తదితర రంగాలలో పనిచేసే వారందరిని పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు బూదాల చిన్న, ఆర్. వందనం, సంపెంగుల రాజు, పచ్చిగొర్ల ఏసు, ఏసు పాదం, కంచర్ల కోటేశ్వరావు, రమణారెడ్డి, లింగేశ్వరరావు, కోటేశ్వరమ్మ దేవమ్మ మార్తమ్మ కొండమ్మ మహిళ కార్మికులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. ధర్నా అనంతరం కమిషనర్‌ని కలిశారు.



ఆరోగ్య సురక్ష కేంద్రం ప్రారంభం



ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని బర్గాయపాలెం గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష కేంద్రాన్ని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరాల ద్వారా ప్రజల ఆరోగ్య సమస్యలకు పరిష్కారం జరుగుతుందన్నారు. ఫ్యామిలీ డాక్టర్, సీహెచ్‌ఓలు, ఎఎన్ఎంలు తీసుకుంటారని అన్నారు. చికిత్స అనంతరం పేషెంట్లకు అవసరమైన కన్సల్టేషన్ సేవలతో పాటు అవసరమైన మందులను వారికి అందజేస్తారన్నారు. కార్యక్రమంలో వైద్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణంలో సమస్యలపై దృష్టిసారించండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలో సమస్యల పరిష్కారంపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణలో అశ్రద్ధ చేయొద్దని, అధికారులు ప్రతి రోజూ వార్డుల్లో పర్యటించాలని వైసిపి సమన్వయ కర్త మల్లెల రాజేష్ నాయుడు అన్నారు. స్థానిక ఎన్. ఆర్.టి. సెంటర్‌లోని పార్టీ కార్యా లయంలో జరిగిన మున్సి పల్ అధి కారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మునిసి పల్ ఛైర్మన్, అధికారులు హాజ రయ్యారు. రాజేష్ నాయుడు మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న సమస్యల పరిస్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నిధులు సమకూర్చే విసయం తాను చూసుకుంటానని, మునిసిపల్ అధికారులతో అన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పట్టణంలో నిత్యం 62 టన్నుల చెత్త వ్యర్థాలు విడుదలవు తుండగా. 32 టన్నులు జిందాల్ పవర్ ప్లాంట్‌కు పంపిస్తున్నట్లు చెప్పారు. 30 టన్నులు మానుకొండ వారిపాలెం వద్ద ఉన్న డంపింగ్ యార్డుకు తరలిస్తున్నామన్నారు. చెత్త సేకరణ మరింత మెరుగ్గా జరగా లంటే తక్షణం డంపర్ బిన్స్ 10, చెత్త సేకరణ ట్రాలీలు 30 కొను గోలు చేయాల్సి ఉందని, పట్టణంలో మొత్తం ఇంటర్ కనెక్షన్‌లు చేసేందుకు కోటి రూపాయల వరకు నిధులు అవసరమవుతాయని అన్నారు. స్పందించిన రాజేస్ నాయుడు వెంటనే నిధులు విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-పెదకూరపాడు : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ట్యాబులను అందిస్తుందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మంగళవారం మండలంలోని పాటిబండ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు . పాఠశాలలో ఉన్న 36 మంది 10వ తరగతి విద్యార్థులకు విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ ను అందజేశారు.




తెనాలి సమ్మె శిబిరంలో సంఘీభావం తెలుపుతున్న నాదెండ్ల మనోహర్, తాడేపల్లి సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న వి.ఉమామహేశ్వరరావు

8వ రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-తెనాలి

ప్రజా సమస్యలపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ధ్వజమెత్తారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం ఎనిమిదో రోజుకు చేరింది. సమ్మె శిబిరాన్ని మనోహర్ సందర్శించి మాట్లాడారు. కేవలం అబద్ధాలు చెప్పేందుకే జగన్ గతంలో పాదయాత్ర చేశారని ఎద్దేవా చేశారు. కార్మికుల సమస్యలపై స్పందించలేని ప్రభుత్వం స్పందన కార్యక్రమం నిర్వహించటం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మిక సంఘ నాయకులతో చర్చలు జరిపి, సమస్యలను పరిష్కరించాలని కోరారు. జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వమే కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు షేక్ హుస్సేన్‌వలి, సిపిఎం మండల కార్యదర్శి కె.బాబుప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

మున్సిపల్ కార్మికుల ఆకలి కేకలు మీకు వినిపించడంలేదా? అని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు. వారి నోట్లో మట్టి కొడితే చూస్తు ఊరుకోమని, సిఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజేషన్ చేసి జీతాలు ఇవ్వాలని కోరారు. వాగ్దానాలు అమలు చేయని వాళ్లను ఇంటికి పంపించిన సంగతి గుర్తు పెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జె.శివశంకరరావు, బి.వెంకటేశ్వర్లు, డి.వెంకటరెడ్డి, శ్రీనివాసకుమారి, వి.దుర్గారావు, కె.కరుణాకరరావు, డివి భాస్కరరెడ్డి, డి.విజయబాబు, కె.వెంగమ్మ, ఆర్.వేణు, నాగమణి, సిహెచ్.మరియదాసు, ఎం.డేవిడ్, సుశీలరావు, కొండయ్య, ఎం.కామాక్షి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కార్మికులు ఒంటికాలిపై నిలిచి నిరసన తెలిపారు.

ఉండవల్లిలో మంగళవారం సాయంత్రం చెత్త తొలగించేందుకు అధికారులు వాహనాలను తెచ్చారు. విషయం తెలిసిన సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి, వి.వెంకటేశ్వరరావు వాహనాన్ని అడ్డుకున్నారు. దీంతో రోడ్డుపై పెద్దఎత్తున వాగ్వివాదం చోటుచేసుకుంది. మున్సిపల్ అధికారులు, కార్మికుల మధ్య వైరుధ్యాలు సృష్టిస్తూ తమాషాలు చూస్తున్నారని ప్రభుత్వంపై రవి మండిపడ్డారు.

ప్రజాశక్తి-మంగళగిరి

కార్పొరేషన్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో మున్సిపల్ కార్మికులు సిఎంకు సాష్టాంగ నమస్కారాలు వినూత్న నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, యూనియన్ నాయకులు వై.శివనాగేశ్వరరావు, కె.ఏసు, ఎం.నాగార్జున, వి.శ్రీను, ఎం.శ్రీను, ఎస్.శాంతి, ఎం.మేరీ, అంజమ్మ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా స్థానిక ఎఐటియుసి కార్యాలయంలో సమావేశం నిర్వహించగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడారు. సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.





ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఎర్రబాలెంలో సమ్మె శిబిరానికి రాజధాని ప్రాంత పారిశుధ్య కార్మికుల సంఘం గౌరవాధ్యక్షులు ఎం.రవి అధ్యక్షత వహించారు. రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య, జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వరరావు మద్దతుగా మాట్లాడారు. నాయకులు బి.సుబ్బారావు, అపార్ట్మెంట్ వాచ్మెన్ కం లాండ్రీ వృత్తిదారుల సంఘం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసరావు, యు.పార్థసారథి, ఆర్.సాంబయ్య, వైసిపి గ్రామ అధ్యక్షులు గుండాల శ్రీనివాసరావు మద్దతు తెలిపారు. నాయకయులు టి.బాబు, ఓ.రామారావు, టి.ఆదిలక్ష్మి, కె.కోటేశ్వరి, ఎన్.దివ్య, ఎం.శ్రీను, విశ్రాంతమ్మ, ఎం.దుర్గా, నాగేశ్వరావు, టి.దుర్గ పాల్గొన్నారు.



ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పట్టణంలోని సమ్మె శిబిరం కొనసాగుతోంది. సిఐటియు నాయకులు ఎన్.రమేష్ మాట్లాడారు. మంగమ్మ, భూషమ్మ పాల్గొన్నారు.


యార్డు మాజీ చైర్మన్ శ్రీధర్‌కు తీవ్ర అస్వస్థత

ప్రజాశక్తిలి-దుగ్గిరాల

స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డు మాజీ చైర్మన్ కేసంనేని శ్రీధర్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం ఆయన స్వగ్రామం రేవేంద్రపాడులో ఇంటి సమీపంలో అకస్మాత్తుగా కుప్పకూలిపోయారు. మధుమేహం ఎక్కువగా ఉండటంతో ఇలా జరిగినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ప్రస్తుతం తాడేపల్లి మణిపాల్ ఆసుపత్రి అత్యవసర భాగంలో చికిత్స పొందుతున్నారు. కంఠంరాజు కొండూరు గ్రామ కార్యదర్శి వెంకటేశ్వరరావు సోమవారం విధి నిర్వహణలో తమ కార్యాలయంలోనే కుప్పకూలిపోయారు. ఆయన కూడా కొన్నేళ్ళుగా మధుమేహంతో బాధపడుతున్నారు. ఆయనను విజయవాడ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్నారు. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లు డాక్టర్లు నిర్ధారించారు.

'గతం కంటే వైభవంగా సంక్రాంతి సంబరాలు'

ప్రజాశక్తి-దుగ్గిరాల : గతంలో కంటే వైభవంగా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తామని రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ అన్నారు. ఈ మేరకు కరపత్రాలను ఆయన దుగ్గిరాలలో మంగళవారం ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన సేవా సంస్థ దోస్త్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తారని, దేశంలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న వారితోపాటు విదేశాల్లో ఉన్నవారు సైతం ఈ సంబరాలకు తప్పకుండా హాజరరన చెప్పారు. దోస్త్ సభ్యులు మాట్లాడుతూ 11వ తేదీన నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరంలో తాడేపల్లి మణిపాల్ ఆసుపత్రి వైద్యుల ద్వారా కేన్సర్ స్క్రీనింగ్, గుండె ఎముకలతో పాటు వివిధ రకాల పరీక్షలు పెద్దలకు పిల్లలకు వేరువేరుగా నిర్వహిస్తారని చెప్పారు. 13వ తేదీన వివిధ రకాల ఆటల ఆటల పోటీలతో పాటు వ్యాసరచన చిత్రలేఖన పోటీలు, 14వ తేదీన మహిళలకు ముగ్గుల పోటీతో పాటు ఏకపాత్రాభినయం, కోలాటం, జానపద నృత్యాలు, విచిత్ర వేషధారణ తదితర పోటీలను నిర్వహిస్తామని చెప్పారు. విజేతలకు బహుమతులు కూడా ఉంటాయన్నారు. కార్యక్రమంలో దోస్త్ అధ్యక్షులు ఎం.గాంధీ, సభ్యులు జి.వాసు, మాజీ ఎంపిపి వి.శ్రీకృష్ణప్రసాద్, స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ కె.గిరిధర్‌రావు, వి.నరసింహారావు, జె.నరేంద్ర, సయ్యద్



కరీముల్లా, ఎన్.నాని, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేరుకుపోతున్న చెత్త నిల్వలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : పారిశుధ్య కార్మికులు సమ్మె నేపథ్యంలో కుంచనపల్లిలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. బహుళంతస్తుల భవనాలు అధికంగా ఉండడంతో ఇంటి పరిసరాలలో వాడిన వ్యర్థపు చెత్త మూటలను మహిళలు రోడ్డుపైనే వేస్తున్నారు. డ్రెయినేజీ కాల్వలు పారుదల లేక మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచి వీధులన్నీ దుర్గంధం వెదజల్లుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులతో మాట్లాడి సమ్మె విరమింపజేయాలని, జాప్యమైతే ప్రజారోగ్యానికి ముప్పని పలువురు చెబుతున్నారు.





పింఛన్లను పంపిణీ చేస్తున్న బలసాని కిరణ్ కుమార్

పెంచిన పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-పెదనందిపాడు

పెంచిన పింఛను పంపిణీని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ నూతన ఏడాది సందర్భంగా 'వైఎస్సార్ పెన్షన్ కానుక' మొత్తాన్ని రూ.3 వేలకు సిఎం జగన్ పెంచారని చెప్పారు. ఎక్కువ మందికి, ఎక్కువ మొత్తంలో పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రరపదేశ్ మాత్రమేనన్నారు. కార్యక్రమంలో ఎంపిపి టి.హెప్సిబా, సర్పంచ్ డి.పద్మారావు, వైసిపి మండల కన్వీనర్ షేక్ ఖాసింపీరా, ఏబీ పాలెం, పెదనందిపాడు సొసైటీ చైర్మన్లు కె.భూషయ్య, డి.నాగయ్య, వైసిపి రైతు విభాగం నాయకులు కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నాగకోటిరెడ్డికి పిహెచ్‌డి



ప్రజాశక్తి - ఎఎన్‌యు : కాసు బ్రహ్మానందరెడ్డి డిగ్రీ కళాశాల భౌతికశాస్త్ర ఆధ్యాపకులు గాదె నాగకోటిరెడ్డికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. వర్సిటీ ప్రొఫెసర్ ఎస్.వీరయ్య, ప్రొఫెసర్ జి.నాగరాజు పర్యవేక్షణలో 'ది ఇన్ఫ్లూయన్స్ ఆఫ్ సిల్వర్ అండ్ గోల్డ్ ఆయాన్స్ ఆన్ ది డైఎలక్ట్రిక్ డిస్పర్షన్ డైపోలార్ రిలాక్సేషన్ డైనమిక్స్ ఆఫ్ జింక్ సెలీనియమ్ ఫాస్ఫేట్ గ్లాస్ సిరామిక్' అంశంపై సమర్పించిన పరిశోధనకు గాను కోటిరెడ్డికి పిహెచ్‌డి లభించింది. ఈ మేరకు డాక్టరేట్‌ను వీసీ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ నుండి కోటిరెడ్డి అందుకున్నారు. కార్యక్రమంలో వర్సిటీ భౌతికశాస్త్ర విభాగాధిపతి సంధ్యకోల్ పాల్గొన్నారు. కోటిరెడ్డి మాట్లాడుతూ ఎక్కువ కాలం పనిచేసేలా కృత్రిమ మేధలో ఉపయోగపడే బ్యాటరీలను తయారు చేయడంపై తాను పరిశోధన చేసినట్లు చెప్పారు. గ్లాస్ సిరామిక్స్ మెటీరియల్స్‌పై బంగారం, వెండి లోహాల ప్రభావంపై పరిశోధన కొనసాగిందన్నారు. తన పరిశోధనకు సహకరించిన వీసీ రిటైర్డ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అధికారి డాక్టర్ భవనం ఆంజనేయరెడ్డి, పర్యవేక్షకులు ప్రొఫెసర్ వీరయ్య, ప్రొఫెసర్ నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. నాగకోటిరెడ్డిని కళాశాల కార్యదర్శి, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ప్రిన్సిపల్ సిహెచ్‌వి నాగిరెడ్డి అధ్యాపకులు అభినందించారు.

'యూనివర్సల్' విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - మేడికొండూరు

డోకిపర్రు సమీపంలోని యూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళశారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇన్ఫ్రాటెక్ సిస్టమ్స్ కంపెనీ హెచ్‌ఆర్ ఆధ్వర్యంలో రెండు దశలలో ఎంపికలు నిర్వహించగా 32 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ ఫాతిమా మర్రెడ్డి తెలిపారు. వీరిని కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ సిహెచ్ కిషోర్‌బాబు, ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ కేశవరెడ్డి అభినందించారు.





ఎమ్మెల్యే గిరిధర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఉద్యోగ భద్రత లేకుంటే ఉరే దారి

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె 14వ రోజుకు చేరుకుంది. తమను రెగ్యులర్ చేయాలని, లేనిపక్షంలో మాకు ఉరే దారి అని తెలియజేస్తూ మంగళవారం గుంటూరు కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరంలో, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని సమ్మె శిబిరంలో సమగ్రశిక్ష ఉద్యోగులు ఉరితాళ్లతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా గుంటూరు శిబిరంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రకాష్, అబ్దుల్ రెహమాన్, మహిళా కార్యదర్శులు శివపార్వతి, శ్రీదేవి, రాధా, కోశాధికారి ఎం.గంగయ్య, కె.కిరణ్ కుమార్ ప్రసంగించారు. పాదయాత్రలో జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగులందర్నీ పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, విద్యాశాఖలో విలీనం చేయాలని కోరారు. నిత్యావసరాల ధరలు పెంచుతూ, ఉద్యోగుల వేతనాలు పెంచ కపోతే ఎలా బతకాలని ప్రశ్నించారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా ఉద్యోగుల్ని మోసం చేశారని, పార్ట్ టైం టీచర్ల చేత ఫుల్ టైం పని చేయించుకుంటూ, ఆఖరికి మహిళా ఉద్యోగులని కూడా చూడకుండా పుస్తకాల లోడింగ్ అన్లోడింగ్ పనులు కూడా చేయించారని విమర్శించారు. ఇప్పుడు రెండు గంటల వేతనాలు మాత్రమే చెల్లిస్తామని ప్రభుత్వం చెప్పడం అన్యాయన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే వరకూ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు జ్యోతి, చలపతి, సతీష్, సుభాని, వినోద్,చంద్ర, మాధురి, జాఫర్ పాల్గొన్నారు.

పల్నాడు శిబిరంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ విద్యా శాఖలో కీలకంగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు 20 కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ప్రాతిపదికగా పని చేస్తున్నారని, వారిని పర్మినెట్ చేయాలని కోరారు. అప్పటి వరకూ సమ్మెను కొనసాగి ంచాలని, తమ పూర్తి మద్దతు ఉంటుందని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 45 వేల మంది ఉద్యో గులు సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేకపోవడం సిగ్గుచేటన్నారు. సమ్మెకు శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామా రావు, డిసిసి జిల్లా అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్ సంఘీ భావం తెలిపారు ఉద్యోగులు అంజిరెడ్డి, పి.రామకృష్ణ, పి.సాంబశివరావు, శ్రీకాంత్, మల్లికార్జున్, లాజర్, వీరనారాయణమ్మ, ప్రశాంతి, సుబ్బాయమ్మ, భూలక్ష్మి, రజిని, అంజమ్మ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె - ఉరితాళ్లతో నిరసన





ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయం చూపాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఆటో కార్మికుల ఉపాధికి నష్టం కలగ కుండా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పన ఉండాలని, ఇందుకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని గుంటూరు జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌కు వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్రంలో 12 లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉన్నత చదువులు చదివిన వారు సైతం ఉద్యోగాల్లే ప్రైవేటు ఫైనాన్స్ ద్వారా ఆటోలు కొనుగోలు చేసి స్వయం ఉపాధి పొందుతు న్నారన్నారు. ప్రతినెలా కిస్తీలు చెల్లిస్తూ, అటు కుటుంబ పోషణ చూసుకుంటున్నారని చెప్పారు. ఇప్పటికే పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు, ఇన్సూరెన్స్ ప్రీమియం, పెనాల్టీలు ఇలా అన్ని రకాల ఫీజులూ పెంచటంతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, ఉపాధి తగ్గిందన్నారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ప్రభుత్వం ఉచిత ప్రయాణం కల్పించాలని భావిస్తున్నట్లు తెసిందన్నారు. ఈ నిర్ణయం మంచిదేనని, ఆహ్వానిస్తున్నామని, అయితే ఇప్పటికే ఆటోలకు బాడుగల్లేక ఇబ్బంది పడుతున్న డ్రైవర్లకు ప్రత్యామ్నాం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఆటో డ్రైవర్లకు నెలకు రూ.12 వేలు ఇవ్వాలని, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు, ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించాలని, అధిక చలానాలు, జిఒ 21 రద్దు చేయాలని, వాహన మిత్ర పథకం లైసెన్స్ ఉన్న అందరికీ వర్తింప చేయాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి 60 ఏళ్ల దాటిన ప్రతి డ్రైవర్‌కు పెన్షన్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నన్నపనేని శివాజీ, జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, నగర కార్యదర్శి జి.శంకరరావు, మురళికృష్ణ, కొండలరావు, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తైక్వాండో జాతీయస్థాయి పోటీల్లో సత్తాచాటిన నెహ్రూనికేతన్ విద్యార్థిని

ప్రజాశక్తి - తెనాలి



స్థానిక బోస్ రోడ్డులోని నెహ్రూ నికేతన్ విద్యార్థిని షేక్ సనా ఫాతిమా తైక్వాండోలో జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటినట్లు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళి కాంత్ దాసరి మంగళవారం తెలిపారు. చాన్ హన్ ఇంటర్నేషనల్ టైక్వాండో ఫెడరేషన్, బాపట్ల జిల్లా రేపల్లెకు చెందిన బోధిధర్మ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో గతనెల 30, 31 తేదీల్లో తొలి జాతీయ ట్రెడిషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలను రేపల్లె కేంద్రంగా నిర్వహించారు. ఈ పోటీల్లో అండర్-12 విభాగంలో నెహ్రూ నికేతన్‌లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని షేక్ సనా ఫాతిమా ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పంపిన రజిత పతకం, ప్రశంస పత్రాన్ని విద్యార్థినికి మురళికాంత్ అందించి అభినందించారు.

చివరి భూములకు నీరివ్వాలి

ప్రజాశక్తి-తెనాలి



కొమ్మమూరు కెనాల్ పరిధిలో చివరి భూములకు నీరందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి, ప్రకాశం జిల్లా రైతు సంఘం కార్యదర్శి తూబాటి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి మంగళవారం కృష్ణాడెల్టా ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.మల్లిఖార్జునను కలిసి విన్నవించారు. కొమ్మమూరు కెనాల్ పరిధిలో సంతరావూరు, పెదగంజాం లాకుల కింద 20 వేల ఎకరాల్లో పంటలు చిగురు పొట్ట, పొట్ట దశలో ఉన్నాయని, వాటికి సాగునీరు అవసరమని అన్నారు. చివరి భూములకు కనీసం రెండు విడతలు నీరందించాలని కోరారు. నీరందించకుంటే ఇప్పటికే నష్టాల్లో ఉన్న రైతులు మరింత నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు. ఈఈ మాట్లాడుతూ కృష్ణా బ్యారేజ్ నుంచి నీటి విడుదల ప్రభుత్వ నిర్ణయమని, రైతుల విన్నపాలను ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. కార్యక్రమంలో రాచూరి సుబ్బారావు, రైతులు ఎ.సాంబశివరావు, కె.బోసు, కె.రామారావు, వి.రాఘవులు, సిహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'కబ్జాలను చట్టబద్ధం చేయడానికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్'

ప్రజాశక్తి - తెనాలిరూరల్



తెనాలిలో లాయర్ల దీక్షలకు మద్దతు తెలుపుతున్న నాదెండ్ల మనోహర్, ఆలపాటి రాజేంద్రప్రసాద్

సామాన్యుడి ఆస్తులకు రక్షణ లేని చట్టాలు సరికాదని, తెనాలిలో 27/23 ఆంధ్రప్రదేశ్ భూ హక్కుల చట్టం రద్దు చేయాలని జనసేన పార్టీ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కొత్తపేట కోర్టు ఆవరణ బయట దీక్షలు నిర్వహిస్తున్న న్యాయవాదులకు వారిరువురూ సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూ హక్కుల చట్టం అనాలోచిత నిర్ణయమని నాదెండ్ల మనోహర్ అన్నారు. భూ కబ్జాలు పేరిట దోపిడీలు చేస్తూ తాము అవలంబిస్తున్న తీరును చట్టబద్ధం చేసుకునేందుకు జగన్ సర్కారు తీసుకున్న రాజకీయ నిర్ణయమన్నారు. సామాన్యులెవరికీ ఈ చట్టం ఉపయోగం కాదని, చట్టం అమలు విషయంలో ప్రభుత్వం తెచ్చిన జిఓ 512ను నిలిపివేయలని డిమాండ్ చేశారు. సామాన్యుడి ఆస్తుల రక్షణకు సంబంధించి భరోసాను కల్పించలేని చట్టాలను తిప్పికొట్టాలని ఆలపాటి రాజేంద్రప్రసాద్ ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా భూ వివాదాలను పరిష్కరించుకునేందుకు సివిల్ కోర్టులున్నాయని చెప్పారు. భూ హక్కు చట్టాన్ని నిర్ణయించే అధికారం ల్యాండ్ టైటిలింగ్ అధికారికి కల్పించడం వల్ల కొత్త వివాదాలు తలెత్తే అవకాశం ఉందని, దీనివల్ల ఇద్దరు వ్యక్తుల మధ్య వచ్చే వివాదాన్ని ఏకపక్షంగా పరిష్కరించే అవకాశం ఉందని అన్నారు. ప్రజాస్వామ్యానికి అవసరంలేని చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు చేస్తున్న న్యాయ పోరాటానికి జనసేన టిడిపి పార్టీల పూర్తి మద్దతు ఉంటుందని ఉద్ఘాటించారు. కార్యక్ర మంలో జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షు డు గాదె వెంకటేశ్వర్లు, తెనాలి బార్ అసోసి యేషన్ జనరల్ సెక్రెటరి గౌరి శంకర్, న్యాయ వాదులు జి.సురేష్, కె.రాంబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూమి హక్కుల యాజమాన్యం చట్టం రద్దు కోసం మంగళగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రిలే నిరాహార దీక్ష ప్రారంభమయ్యాయి. న్యాయవాదులు మాట్లాడుతూ ప్రభుత్వం దొడ్డిదారిని తెచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జె.లెనిన్, న్యాయవాదులు సిహెచ్ శ్రీధర్, ఎం.సురేంద్ర, పి.పానకాలు, జి.రామారావు పాల్గొన్నారు.

22న ఓటర్ల తుది జాబితా విడుదల

ప్రజాశక్తి-గుంటూరు : భారత ఎన్నికల కమిషన్ తాజాగా విడుదల చేసిన రీ షెడ్యూల్ మేరకు డిసెంబర్ 9 వరకు అందిన ఫిర్యాదులు, అభ్యంతరాలను జనవరి 12లోగా క్షేత్ర స్థాయి విచారణ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుం టామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్‌ఓ కీర్తి చేకూరి అన్నారు. మంగళవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరి రివిజన్ 2024పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 22న ఓటర్ల తుది జాబితా విడుదల అవుతుందని, 12 లోపు డ్రాఫ్ట్ రోల్‌పై అందిన అన్ని ఫిర్యాదులు, ఆర్జీలను పరిష్కరించడానికి బిఎల్‌ఓలు యాక్షన్ ప్లాన్ ఇచ్చామని తెలిపారు. నూతనంగా ఫారం-6 ద్వారా ఓటు దరఖాస్తు చేసే వారు సరైన ధ్రువ పత్రాలివ్వకుంటే చట్టపరమైన చర్యలకు భాధ్యులవుతారని స్పష్టం చేశారు. సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్‌ఓ, అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, ఏఈఆర్‌ఓ బి.శ్రీనివాసరావు, సూపరిండెంట్లు సాంబశివరావు, పద్మ పాల్గొన్నారు.

క్రికెట్‌లో లోటస్ విద్యార్థుల సత్తా



ప్రజాశక్తి-గుంటూరు : అండర్ ఆర్మ్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా గతవారం రాజస్థాన్‌లోని జున్‌జున్ నగరం జబర్మల్ టిబర్వాల్ యూనివర్సిటీలో నిర్వహించిన ఆలిండియా 11వ అండర్ ఆర్మ్ క్రికెట్ అండర్-16 నేషనల్ ఛాంపియనిషిప్ అండ్ ఫెడరేషన్ కప్ 2023 పోటీల్లో లోటస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. తమ పాఠశాలకు చెందిన జి.నిఖిల్‌శ్రీనివాస్, డి.జ్ఞానదీప్ ప్లేయర్ ఆఫ్ ది టీం, బెస్ట్ బౌలర్‌గా ప్రథమ బహుమతి విన్నర్ ట్రోఫీ కైవసం చేసుకున్నారని స్కూల్ డైరెక్టర్ పి.వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు. స్థానిక కష్ణనగర్ లోటస్ హైస్కూల్‌లో మెడల్స్, ట్రోఫీ సర్టిఫికెట్‌లతో ఛాంపియన్షిప్ సాధించిన విద్యార్థులను బొకేలు అందించి అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి.ఝాన్సీరాణి, క్రీడా శిక్షకులు డి.పవన్‌చక్రి, ఉపాధ్యాయులు అప్పారావు, సుమన్, రాజేష్ పాల్గొన్నారు.